

Twitter

**IYR Krishna Rao** @IYRKRao
FollowingFollowing @IYRKRao

What I struggled for four years and could not achieve for archakas enadu achieved it with one front page news item . Thank u enadu

8:10 PM - 30 Oct 2017

# స్వామీ.. అన్నమేదీ?

- పూజారులకు కనీస వేతనం కరవు
- విలవిల్లాడుతున్న అర్చక కుటుంబాలు
- ఆలయాల్లో ధూపదీపాలకూ కష్టమే



రాష్ట్రంలోని ఆలయాల్లో నిత్యం దేవుడికి ధూపదీప నైవేద్యం పెడుతున్న అర్చకుల కుటుంబాలకు కనీస వేతనం అందడం లేదు. ఆలయాలనే నమ్ముకున్న అర్చక కుటుంబాలు ఆ వృత్తిలో ముందుకు సాగలేక, వదిలి ప్రత్యామ్నాయం చూసుకోలేక విలవిల్లాడుతున్నాయి. ఓ వైపు తెలంగాణ ప్రభుత్వం అర్చకులందరికీ వేతన స్కేలు వర్తింపజేసేందుకు, తాత్కాలిక విధానంలో ఆలయాల్లో పని చేస్తున్న వారిని క్రమబద్ధీకరించేందుకు ఉత్తర్వులిచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో కనీస వేతనం అమలు చేయడం లేదని పురోహితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు ఉత్తర్వులు అమలు కావడం లేదని, దేవాదాయ, ధర్మాదాయశాఖ చేసిన చట్టమూ పట్టించుకోవడం లేదని ఆందోళన చెందుతున్నారు.

### రాష్ట్రంలో ఆలయాలు ఇలా..

మొత్తం ఆలయాలు: **23** వేలకు పైగా, ప్రధాన ఆలయాలు: **8**
రూ.**25** లక్షల కన్నా ఎక్కువ ఆదాయం వచ్చేవి: **115**
రూ.**2** లక్షల నుంచి రూ.**25** లక్షల వరకు ఆదాయం వచ్చేవి: **794**
రూ.**2** లక్షల కన్నా తక్కువ ఆదాయం వచ్చేవి: **22,788**
ఇందులో రూ.**50** వేలకు మించి ఆదాయం వచ్చేవి: **3,670**

- పూర్తి కథనం 3లో